APEPDCL
Eastern Power
Distribution Company of A.P. Ltd
ఆంధ్ర ప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ

Corporate Communication Wing
Seethammadhara,
Visakhapatnam-13.
Ph No: 0891-2582110 Cell: 9440812384
Visit us at:www.apeasternpower.com
e-mail:mgr_cc@apeasternpower.com

పత్రికా ప్రకటన

# పచ్చదనంతో అహ్లాదకర వాతవరణం

## ఏపీఈపీడీసీఎల్ సీఎండీ అహ్మద్ నదీమ్

పచ్చదనంతో అహ్లాదకర వాతావరణం ఏర్పడుతుందని ఆంధ్ర ప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ అహ్మద్ నదీమ్ అన్నారు. ప్రభుత్వం చేపట్టిన **నవ వన ఉద్యమం** కార్యాక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం మదురవాడలోని స్థానిక సబ్‌డివిజనల్ కార్యాలయంలో మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని పెంచాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. మొక్కలను నాటిన తరువాత వాటిని సంరక్షించడానికి ప్రాదాన్యతను ఇవ్వాలని ఆయన అధికారులకు సూచించారు. మొక్కలు పెంచడంతో కాలుష్యం తగ్గుతుందని ఆయన అన్నారు. మొక్కలు మనుషులకు అనేక రకాలుగా ఉపయోగపడతాయని వాటిని సంరక్షిస్తే అవి మనలను సంరక్షిస్తాయని ఆయన అన్నారు. కార్యక్రమంలో భాగంగా సంస్థ డైరెక్టర్లు వి.సూర్యనారాయణ, వై.నారాయణ, సీజీఎం టెక్నికల్ పి.రామమోహన్, సీజీఎం ఆపరేషన్స్ అండ్ కస్టమర్ సర్వీసెస్ బి.రమేష్ ప్రసాద్ తదితరులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో విశాఖపట్నం సర్కిల్ ఎస్.ఇ., బి.శేషుకుమార్ తదితరులు పాల్గోన్నారు.

Dy.General Manager-Corporate Communication,
APEPDCL,Corporate Office,Visakhapatnam.

**To**
**All The Buareu Chiefs/ Editors/Staff Reporters,**
**Print and Electronic Media,**
**Visakhapatnam.**

PNo: CCW/APEPDCL/Issued on Date:16-07-10

Eastern Power
Distribution Company of A.P. Ltd
ఆంధ్ర ప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ

Corporate Communication Wing
Seethammadhara,
Visakhapatnam-13.
Ph No: 0891-2582110 Cell: 9440812384
Visit us at:www.apeasternpower.com
e-mail:mgr_cc@apeasternpower.com

పత్రికా ప్రకటన

# విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలి

## ఏపీఈపీడీసీఎల్ మదురవాడ సబ్‌డివిజన్, ఇఆర్‌ఓ కార్యాలయం ప్రారంభం కార్యక్రమంలో సీఎండీ అహ్మద్ నదీమ్

విద్యుత్ శాఖ అధికారులు వినియోగదారుల సేవలకు అధిక ప్రాదాన్యతను ఇవ్వాలని ఆంధ్ర ప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఈపీడీసీఎల్) ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ (సీఎండీ) అహ్మద్ నదీమ్ అన్నారు. మదురవాడలో 28.5 లక్షల రూపాయలతో నిర్మంచిన సబ్-డివిజనల్ ఆధికారి ఎలక్ట్రిసిటీ రెవెన్యూ అఫీసర్ కార్యాలయాల భవన సముదాయాన్ని ఆయన శుక్రవారం ఉదయం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యుత్ అనేది ప్రతిఒక్కరికి అవసరమని విద్యుత్ సేవలు అందించడంలో అధికారులు ముందుండాలని ఆయన అన్నారు. వినియోగదారులు సంస్థకు ఎంతో ముఖ్యమని వారి సేవలకు ప్రత్యేక ప్రదాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. శాశ్వత భవనాలు లేని కార్యాలయాలకు శాశ్వత భవనాలు నిర్మించడానికి ప్రయత్నిస్తున్నామని అన్నారు. కొత్తగా ఏర్పాటుచేసిన మూడో జోన్ డివిజినల్ ఇంజనీర్‌కు సబ్-డివిజన్ కార్యాలయం నిర్మించిన స్థలానికి వెనుక భాగంలో శాశ్వత భవనాలు నిర్మించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా కార్యాలయం వెనుక ఉన్న కాళీ ప్రదేశాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో పాల్గొన్న డైరెక్టర్ వి.సూర్యనారాయణ, వై.నారాయణ తదితరులు అధికారుల గదులను ప్రారంభించారు. కార్యక్రమంలో సీజీఎంలు పి.రామమోహన్, బి.రమేష్ ప్రసాద్, ఎస్.ఇ., బి.శేషుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

Dy.General Manager-Corporate Communication,
APEPDCL,Corporate Office,Visakhapatnam.

**To**
**All The Buareu Chiefs/ Editors/Staff Reporters,**
**Print and Electronic Media,**
**Visakhapatnam.**